## సిపిఐ(ఎం-ఎల్) ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

# కామ్రేడ్ డి.వి.కె.కు జోహార్లు

**సిపిఐ(ఎం-ఎల్)** ప్రజాపంథా తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి సీనియర్ విప్లవ నాయకుడు కా॥ డి.వి.కె. (76 సం॥లు) కాన్సర్ వ్యాధితో పోరాడుతూ 26-6-22న మరణించారు.

కా॥ డి.వి.కె. నిజామాబాద్‌లో విద్యాభ్యాసం అనంతరం బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికశాఖలో ప్రభుత్వోద్యోగం చేశారు. విప్లవపార్టీ నాయకుడు కా॥ పరుచూరి సీతారామయ్యగారితో ఉద్యమ పరిచయాల్లోకి వచ్చారు. గోదావరిలోయ ఉద్యమ ప్రభావంతో ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలోకి వచ్చారు. 1971-72లో పార్టీలో చేరారు. 1975లో రాష్ట్రకమిటి సభ్యుడిగా ఎంపిక చేయబడి, ఫారెస్టు ప్రాంత ఉద్యమ బాధ్యతలు నిర్వహించారు. 'విమోచన' పత్రిక బాధ్యునిగా కొంతకాలం పనిచేశారు. కా॥ డి.వి.కె. సుదీర్ఘకాలం సిపిఐ(ఎం-ఎల్) నాయకునిగా, ఐఎఫ్‌టియు నేతగా, క్రమశిక్షణ నీతి నిజాయితీలతో పనిచేశారు. కమ్యూనిస్టు విప్లవకారునిగా ప్రజల మధ్య జీవితకాలం కృషిసలిపారు.

కా॥ డి.వి.కె. మరణం పట్ల సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటీ జోహార్లర్పిస్తోంది. వారి కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు సానుభూతిని తెలియబరుస్తోంది.

**విశ్వం**
ప్రధాన కార్యదర్శి
సిపిఐ(ఎం-ఎల్)

**కోల్‌కతా**
**26-6-22**